# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 444 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.21.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఈ నెల 30న విశాఖ వేదికగా జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 15వేల మందికిపైగా ఆహ్వానం. భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ శ్రేణులకు శ పవన్ కళ్యాణ్ గా రోడ్ మ్యాప్.

## తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రైతులు యూరి యా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం వ్యాప్తంగా వర్షాలు పడు తుండటంతో యూరియా కోసం పరుగులు పెడుతున్నారు. అయితే, యూరియా కొరత సమస్యాత్మకంగా మారింది. గతంలో మాదిరిగా కేటా యింపులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేయకపోవ డం, కోటాలో నెలనెలా కోతలు విధిస్తుండటంతో రైతులకు నిరీక్షణ తప్పడం లేదు. అయితే, తాజాగా.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. వారం రోజుల్లో యూరియా కష్టాలు తొలగిపోనున్నా యని తెలిపింది.రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో ఈ ఏడాది 1.15కోట్ల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. ఎరువులను అధికంగా వాడే పత్తి దాదాపు లక్ష్యం మేరకు, మొక్కజొన్న విస్తీర్ణం కంటే అధికంగా సాగు చేస్తున్నారు. దీంతో యూరియాకు డిమాండ్ ఏర్పడింది. చాలా ప్రాంతాల్లో యూరియా కొరతతో రైతులు దుకా ణాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో యూరియా కోసం తెల్లవారుజామున మూడు గంటల నుంచే రైతులు క్యూ లైన్‌లో నిలబడుతున్నారు. మహబూబాబాద్‌లో జోరు వర్షంలోనూ యూరియా కోసం రైతులు క్యూలైన్లలో వేచి ఉంటున్న పరిస్థితి. మరోవైపు వరంగల్ జిల్లా కానాపురం మండలం బుధరావుపేట, మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా సరఫరా చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డెక్కారు. యూరియా కోసం ప్రధాన జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. యూరియా కోసం ఆందోళన చేస్తున్న రైతులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మద్దతు ప్రకటించారు. రైతుల ఇబ్బందులపై స్పందించని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.యూరియా వచ్చేస్తుంది..డిమాండ్ కు సరిపడా యూరియాను తెప్పించేందుకు కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే రెండు సార్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏడు సార్లు కేంద్రానికి లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. అదేవిధంగా డిమాండ్ కు సరిపడా యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసేలా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణంలో ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల యూరియా పోరాటం ఫలించినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి ఈ వారంలో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ ఆమోదం తెలిపింది. కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్‌మెంట్ ప్రారంభమైంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు వెళ్లాయి. యూరియా కొరత పై పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసి తెలంగాణ రైతాంగం యూరియా కష్టాలపై దేశానికి తెలిసేలా చేసిన ఎంపీలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అభినందనలు తెలిపారు.

# చట్టనిర్బంధంలో ముఖ్యమంత్రి సీటు

**30 రోజులు జైలు జీవితం అనుభవిస్తే**
**ముఖ్యమంత్రి పదవికి అనర్హత వే టు**
**మోడీజీ తోనే ఈ చారిత్రాత్మక బిల్లు ఆమోదం**
**అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే అంశం**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**
**(ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం, అవినీతి నేతలపై అణచివేత చట్టం)**

న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 20:

భారత రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టాన్ని మలచే బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు సహా ఏ ప్రజాప్రతినిధి అయినా నేరం కింద అరెస్టై 30 రోజులు జైల్లో ఉంటే 31వ రోజున ఆటోమేటిక్‌గా పదవి కోల్పోవాలి అని ఈ బిల్లులో స్పష్టమైన మార్గదర్శకాలు పొందుపరిచారు. ఈ రోజు పార్లమెంట్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్వయంగా ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఆమోదం పొందితే ఇకపై అవినీతి నేతలు కుర్చీని కాపాడుకోవడం అసాధ్యం. ప్రజాస్వామ్యానికి ఇది చారిత్రాత్మక రక్షణ కవచం కానుంది.

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ కీలక వ్యాఖ్యలు:

"చట్టం నేతల చేతిలో ఆటవస్తువు కాదు – ప్రజల నమ్మకానికి బలమైన ఆధారం. ఈ బిల్లుతో సత్యనిష్ఠులే ముందుకు వస్తారు. అక్రమాలు, అవినీతి, కుంభకోణాలకు పాల్పడే నేతలు ఇకపై పదవి కోల్పోతారు. ప్రజాస్వామ్యం పునరుజ్జీవనం పొందుతుంది."

అలాగే ఆయన స్పష్టం చేస్తూ..!

మోడీ జీ ఇలాంటి బిల్లు తీసుకురావడం చారిత్రాత్మకం. ఇది దేశానికి కొత్త ముఖచిత్రాన్ని ఇస్తుంది. నీతి నిజాయితీ ధర్మం గల నేతలు మాత్రమే ప్రజాస్వామ్యంలో నిలబడతారు. ఇకపై అవినీతికి, దుర్వినియోగానికి చోటు ఉండదు. రాష్ట్రం నుండి దేశం దాకా సత్యం, ధర్మం పాలన చేస్తాయి."

ప్రజాస్వామ్యానికి కవి మేలుకొలుపు:

వేమన మాటల్లో

దేనినైనా గమనించి వినయముగా నడుచుము నీతి నడవని



నాయకుని గౌరవింపవద్దు"లిలి

శ్రీశ్రీ పిలుపు – "మానవుడా!

నీ కర్తవ్యం కడవలాగే గట్టిది – ధర్మమే నీ ఆయుధం, నిజాయితీనే నీ బలం."

ఈ బిల్లుతో నేరాలకు పాల్పడిన నేతలు ఇకపై ప్రజాస్వామ్యాన్ని మోసం చేసే అవకాశం లేకుండా పోతుంది. ప్రజల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నిజాయితీ, ధర్మం, పారదర్శకత – ఇవే భవిష్యత్ రాజకీయాల పునాది అవుతాయి.

"అవినీతి నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే చట్టం ఇది. ప్రజల ఆశల చిహ్నం ఇది. ప్రజాస్వామ్యానికి పునర్జన్మనిచ్చే బిల్లు ఇది"లి అని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ కొనియాడారు

## ఇండి కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికలో కీలక పాత్ర పోషించడం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రాజకీయాలను ఆకర్షించారు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఉప రాష్ట్రపతి ఎన్నిక ఫలితం ఎలా ఉండబోతుందో అనే విషయమై స్పష్టత ఉన్నప్పటికీ, బలమైన ఎన్డీఏను ఢీకొట్టే అభ్యర్థిగా రిటైర్డ్ న్యాయమూర్తిని తెరపైకి తేవడం వెనుక అనేక వ్యూహాలు ఉన్నాయని అంటున్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తం చేయడానికి ప్రతిపక్షాలు ఉప రాష్ట్రపతి ఎన్నికను ఓ వేదికగా మార్చుకున్నా, తెలుగు రాజకీయాల్లో మాత్రం రేవంత్ రెడ్డి వ్యూహమే ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి ఎన్డీఏ అభ్యర్థిపై పోటీ చేయాలని ప్రతిపక్షాలు నిర్ణయం తీసుకున్న వెంటనే తమిళనాడుకు చెందిన ఎంపీ తిరుచ్చి శివ పేరు ప్రచారంలోకి వచ్చింది. ఎన్డీఏ తరపున తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేతను ఎంపిక చేయడం వల్ల, విపక్షం కూడా అదే వ్యూహం అనుసరించాలనే చర్చ జరిగింది. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యంతో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. రేవంత్ రెడ్డి పక్కా వ్యూహంతోనే సుదర్శన్ రెడ్డిని తెరపైకి తెచ్చారని, ఈ ఎంపిక ద్వారా ఆయన జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుకున్నారని అంటున్నారు. అదే సమయంలో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానానికి మధ్య పొసగడం లేదని, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో అనుబంధం తెంచుకోలేకపోతున్నారన్న విమర్శలకు ఆయన చెక్ చెప్పినట్లే అంటున్నారు. ఓ విధంగా చెప్పాలంటే తన రాజకీయ గురువు చంద్రబాబును మించేలా వ్యూహరచన చేసి జాతీయ రాజకీయాల్లో తెలుగు నేతలకు ప్రతిష్ఠ పెంచారని ప్రశంసలు అందుకుంటున్నారు రేవంత్ రెడ్డి. 2023లో బీఆర్ఎస్ ను గద్దె దించి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఓ విధంగా ఆయన కనిపించే శత్రువులతోపాటు తెరచాటున కత్తి దూస్తున్న అంతర్గత శక్తులతోనూ యుద్ధం చేయాల్సివస్తోందని అంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశించిన పలువురు కాంగ్రెస్ సీనియర్లు అడుగడుగునా రేవంత్ రెడ్డికి అవాంతరాలు సృష్టిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేరుగానే విమర్శలు చేస్తుండగా, ఆయనకు వెనుక నుంచి పలువురు ఉసిగొల్పుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో తన మంత్రివర్గంలో ఎవరు మంత్రులుగా ఉండాలనే స్వేచ్ఛ ఇవ్వకుండా కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి పరిమితులు విధించిందనే ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు భుజాలపై గన్ పెట్టి రేవంత్ రెడ్డిని కాల్చాలని ప్రతిపక్షం బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసి చంద్రబాబు రుణం తీర్చుకునేలా పనిచేస్తున్నారని




ఆరోపిస్తోంది. ఇంటా బయటా ఎదురవుతున్న ఈ సవాళ్ల నుంచి బయటపడేందుకు రేవంత్ రెడ్డి ఇన్నాళ్లు తగిన సమయం కోసం ఎదురుచూశారని, ఉప రాష్ట్రపతి ఎన్నికలను అందుకు వేదికగా చేసుకునే తనపై జరుగుతున్న ప్రచారం, విమర్శలకు ఒకేసారి చెక్ చెప్పారని అంటున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ బీజేపీ పెద్దలతో రేవంత్ రెడ్డి సత్సంబంధాలు కొనసాగిస్తున్నారనే విమర్శలు, ఆరోపణలు కూడా ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అంటున్నారు. ఈ ప్రచారానికి కూడా రేవంత్ రెడ్డి ఇప్పుడు సమాధానమిచ్చినట్లైందని అంటున్నారు. తెలుగు వారిని బరిలోకి దింపడం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క కాంగ్రెస్ మాత్రమే బీజేపీని, ఆ పార్టీ అనుసరిస్తున్న హిందుత్వను వ్యతిరేకిస్తున్నట్లు రేవంత్ రెడ్డి చాటగలిగారని అంటున్నారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీపై మైనార్టీల్లో మరింత ఆదరణ పెరిగేలా వ్యూహం రచించారని అంటున్నారు. ఇక స్వరాష్ట్రంలో తెలంగాణ బ్రాండ్ కు ఏకైక అంబాసిడర్ గా చెప్పుకునే బీఆర్ఎస్ కు రేవంత్ రెడ్డి ఝలక్ ఇచ్చారని అంటున్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తిని ఎంపిక చేయడం విద్యావంతులు, యువతలో కూడా ఆలోచనలు రేకెత్తించిందని అంటున్నారు. అధికారంలో ఉండగా దేశ్ కీ నేతగా చెప్పుకున్న కేసీఆర్ గతంలో ఈ విధంగా తెలంగాణ ప్రముఖులకు జాతీయ స్థాయిలో గౌరవం తెచ్చే పనిచేయలేదని చెప్పుకునేలా రేవంత్ రెడ్డి నిర్ణయం ఉందని అంటున్నారు. ఇదే సమయంలో టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా రేవంత్ రెడ్డి షాక్ ఇచ్చారని అంటున్నారు. బీజేపీ భాగస్వామిగా టీడీపీ, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణణ్ కు మద్దతు ప్రకటించింది. అయితే టీడీపీ పుట్టుకతోనే వినిపించిన తెలుగు వారి ఆత్మ గౌరవం అన్న నినాదం చంద్రబాబును ఇరుకన పెడుతోందని అంటున్నారు. జాతీయ స్థాయిలో తెలుగువారి ఔనత్యాన్ని చాటిచెప్పే సుదర్శన్ రెడ్డి పోటీపై చంద్రబాబు పునరాలోచనలో పడేలా రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.









## లోక్‌సభ ముందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు..




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

బిల్లు ప్రవేశపెట్టిన హెూంమంత్రి అమిత్ షా.. తన లోక్‌సభ ఎంపీలందరికీ మూడు లైన్ల విప్ జారీ చేసిన భారతీయ జనతా పార్టీ.. బిల్లును వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన..

## మక్తల్ లో ఘనంగా.మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి.వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది రాజీవ్ గాంధీ తక్కువ కాలం ప్రధానిగా పనిచేసినా, భారతదేశాన్ని ఆధునిక దిశలో నడిపించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు, సమాచార సాంకేతికత విస్తరణకు, యువతకు కొత్త అవకాశాలు కల్పించడానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదుల వల్లే నేటి భారతదేశం ఒక శక్తివంతమైన, ఆధునిక దేశంగా ఎదిగిందని గుర్తుచేశారు. అభివృద్ధి, సమానత్వం, సద్భావనతో కూడిన సమాజం రాజీవ్ గాంధీ కల అని, ఆ కలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## పడమటి ఆంజనేయస్వామి కోనేరును పరిశీలించిన ఆర్కిటిక్ నిపుణురాలు కల్పన,



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి కోనేరు ను ఆలయ వంశపారంపర్యకర్త ప్రాణేశాచారి, ఆర్కిటిక్ కల్పన అధికారులు /నాయకులు బుధవారం రోజు పరిశీలించారు. రాబోయే జాతరలోపు కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మున్సిపల్ ఏఈ నాగశివ, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, బి.గణేష్ కుమార్, ఎ.రవి కుమార్ లతో కలిసి పరిశీలించారు. అతి త్వరలో కోనేరు సుందరీకరణ పనులు చేపట్టే విధంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు, దీంతోపాటు రాంలీల మైదానం శుభ్రతలు పాటించే విధంగా మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది, కార్యక్రమంలో నాయకులు బోయ వెంకటేష్ ,గోవర్ధన్ , బోయ నరసింహ, దాసరి నరసింహ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో పోటీలలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు బంగారు పతకం కైవసం.

### విద్యార్థులను అభినందించిన ఎ టి డి ఓ చంద్ర మోహన్, హెచ్.ఎం. యన్. చందు



**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థుల వాలీబాల్ జట్టు ఘనవిజయం సాధించింది. యూ%-%15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకంతో పాటు విజేతల ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యన్.చందు మాట్లాడుతూ… "విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. ఈ జోష్‌తో ఈనెల 26, 27న పూణేలో జరిగే జాతీయ స్థాయి సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి, ప్రపంచ వాలీబాల్ కప్ పోటీలలో కూడా పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, వాలీబాల్ కోచ్ వాసులను అభినందించారు.జాతీయ స్థాయి ట్రయల్స్‌కు 9వ తరగతి విద్యార్థులు వై. రిషి వర్మ, కె. వెంకన్న బాబు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు కూడా క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ దొడ్డ అంజయ్య, కోచ్ వాసు, సిబ్బంది సపావత్ బాలు, స్వరూప రాణి, భట్టు శంకర్, పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు, సతీష్ కుమార్ భగవాన్ దాస్, కోట్లేశ్వరరావు, రామ్ ధన్, విజయమ్మ, కృష్ణ, సుక్యా, రవి శశిజ్ఞత, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన సుకుమార్ దర్శకుడి కూతురును సన్మానించిన సీఎం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దర్శకుడు సుకుమార్ భేటీ కుటుంబ సమేతంగా సీఎం నివాసానికి వచ్చిన సుకుమార్ జాతీయ అవార్డు గెలిచిన కుమార్తె సుకృతికి సన్మానం 'గాంధీ తాత చెట్టు' చిత్రానికి దక్కిన ఉత్తమ బాలనటి పురస్కారం ప్రముఖ సినీ దర్శకుడు సుకుమార్ కుటుంబ సమేతంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ బాలనటిగా అవార్డు గెలుచుకున్న సుకుమార్ కుమార్తె సుకృతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. 'గాంధీ తాత చెట్టు' చిత్రంలో ప్రదర్శించిన అద్భుత నటనకు గాను సుకృతి జాతీయ పురస్కారం అందుకుంది. ఈ నేపథ్యంలో సుకుమార్ తన భార్య, కుమార్తెతో పాటు ప్రముఖ నిర్మాత యలమంచిలి రవిశంకర్‌తో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సుకృతి ప్రతిభను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఆమెను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఢిల్లీ సీఎంపై దాడి కేసు నిందితుడు జంతు ప్రేమికుడు?



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపిన విషయం తెలిసిందే.

## భారత్ కు ఎరువులు, యంత్రాల సరఫరాకు సిద్ధమైన చైనా



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

భారత్–చైనా మధ్య సంబంధాలు మెరుగుపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, చైనా విదేశాంగ మంత్రి వాంగ్యా ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తో సమావేశమయ్యారు. ఈ భేటీలో భారత్ కు యూరియా, ఎన్పీకే, డీఏపీ, అరుదైన ఖనిజాలు సరఫరా చేయడానికి చైనా అంగీకరించింది. ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించడం, సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడంపై దృష్టి పెట్టారు

భారత్–చైనా మధ్య సంబంధాలు

మెరుగుపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, చైనా విదేశాంగ మంత్రి వాంగ్యా ఢిల్లీ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తో సమావేశమయ్యారు. ఈ భేటీలో భారత్ కు యూరియా, ఎన్పీకే, డీఏపీ, అరుదైన ఖనిజాలు సరఫరా చేయడానికి చైనా అంగీకరించింది. ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించడం, సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడంపై దృష్టి పెట్టారు.

## తప్పుడు కథనాలను ప్రసారం చేసిన సాక్షి టీవీ

**అసత్యాల సాక్షి మీడియాకి బీఆర్ నాయుడు వార్నింగ్**

**సాక్షి టీవీ, సాక్షి దినపత్రికలకు టీటీడీ ఛైర్మన్ పరువు నష్టం నోటీసు.**

**ఈ నెల 10, 14వ తేదీల్లో సాక్షి నెట్ వర్క్ అసత్య వార్తలు.**



**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 20**

కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన సాక్షి.. నిరాధార వార్తలు ప్రసారం చేసిన సాక్షికి లీగల్ నోటీసు. సాక్షి నెట్ వర్క్ యజమాని వైఎస్ భారతీ రెడ్డికి నోటీసులు. సాక్షి ఉన్నత ఉద్యోగులకూ నోటీసులు జారీ.

## ఇండ్లు లేని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


### మక్తల్ టౌన్ లో రూ. 15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తొలి విడతలో భాగంగా పలువురు లబ్ధిదారులకు.. లక్షరూపాయల బిల్లులు మంజూరు… సీఎం రేవంత్ మంత్రి వాకిటి శ్రీహరి కు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు… తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా… ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,9,13,14,15/16 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా / మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి.. లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా… లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ..సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి గార్లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తాము పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ గడిపామని, తమకు డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని పదేళ్లపాటు ఆశ చూపించి, చివరకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికుడు, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు తమ అకౌంట్లలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అనవసరంగా ఇందిరమ్మ ఇండ్లపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిల్లులు మంజూరు కావని, ఇండ్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని.. లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని… నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా తప్పకుండా మంజూరు చేస్తుందని, ఇందుకు నిదర్శనమే తొలి విడతలో లక్ష రూపాయలు జమ చేశామని అన్నారు. త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకున్న వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతమని, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని రుజువైందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, ఫయాజ్, బోయ వెంకటేష్, మహమ్మద్ సాలం ,మిస్కిన్ నాగరాజు, టీవీ9 వెంకటేష్ ,గుంతల్లి శివకుమార్, మెకానిక్ రాము ,ఆత్మూర్ వెంకట్ రెడ్డి శేఖర్ గౌడ్, కల్లూరి గోవర్ధన్, పాండు , ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి హైమావతి యోసబ్ కుమార్తె భవిత రమేష్ వివాహ మహోత్సవానికి హాజరైన

### కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రాజు నాయక్ రాజ్ కుమార్ జవహర్ లాల్ భాస్కర్ కార్తీక్ జీవన్ ప్రశాంత్





హనుమకొండ జిల్లా 20 న్యూస్ హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో ఈరోజు మాదాసి హైమావతి యోసబ్ కుమార్తె భవిత రమేష్ వివాహ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్టు లావుడియా రాజు నాయక్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ నునావత్ జవహర్ లాల్ సీనియర్ నాయకుడు అలువాల రాజ్ కుమార్ కాంగ్రెస్ లీడర్ కార్తీక్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ భాస్కర్ సీనియర్ లీడర్ జీవన్ ప్రశాంత్ బిక్షపతి కిషన్ నాయక్ చుక్కి బాయ్ బుజ్జమ్మ మొదలైనవారు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలుపుతూ విలదించడం జరిగింది

## వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలలో వెల్లువిరుస్తున్న భక్తిశ్రద్ధలు,

**బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్, మెరమయాడి లకు పూజలు,**

**పలురకాల ఆటలు, పాటల పోటీలతో నూతన ఉత్సవం, అలరిస్తున్న**

**బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు,**

**8 రోజులుగా మహా అన్నదానం, ఈనెల 21 తీజ్ వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం,**





8 రోజులుగా హనుమకొండ వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలలో భక్తిశ్రద్ధలు వెల్లువిరుస్తున్నాయి. రకరకాల ఆటలు పాటల పోటీలతో ఉత్సాహంగా బంజారా ఆడపడుచులు కుటుంబ సభ్యులు తీజ్ పండుగను నిర్వహిస్తున్నారు. తరతరాలుగా వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పే విధంగా తీజ్ పండుగను బంజారా ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బంజారా బాలికలు ఆడపడుచులు నాట్యం చేస్తూ పాటలు పాడుతూ అత్యంత వైభవంగా తీజ్ పండుగను హన్మకొండలోని వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకుంటూ ఎనిమిది రోజులుగా మహా అన్నదానం నిర్వహిస్తూ పలువురి మన్ననలలను పొందుతున్నారు. ఈ ఉత్సవంలో పెళ్లి కానీ అమ్మాయిలు తమ భవిష్యత్తు బాగుండాలని మంచి వరుడు లభించాలని మేరామా యాడి దేవతను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. వర్షాలు బాగా కురిసి ప్రకృతి పచ్చదనంతో పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తీజ్ సందర్భంగా ప్రకృతిని కొలుస్తారు. ఈనెల 21న వికాస్ నగర్ తీజ్ ను వడ్డేపల్లి చెరువు లో నిమజ్జనం నిర్వహించి ఈ ఉత్సవాన్ని ముగిస్తారు. అంతకుముందు హనుమకొండ వికాస్ నగర్ రోడ్ నెంబర్ 31 ఫేజ్ ప్రాంగణము నుండి తీజ్ ను ఎత్తుకొని బంజారా మహిళలు బాలబాలికలు బంజారా పెద్దలు మహా ర్యాలీగా బయలుదేరి వడ్డేపల్లి చెరువు వద్దకు చేరుకుంటారు. ఈ ఉత్సవాలను పర్యవేక్షిస్తున్న వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ నాయకులు వి ఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్ వాంకుడోత్ వీరన్న నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, ధరంసోత్ అనసూయ, మూడ్ రమేష్ నాయక్, లావుద్య రాజు నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, బానోత్ వసంత నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, ధరంసోత్ జగ్రామ్ నాయక్, జాటోత్ సమూల నాయక్, పోరిక రామన్న నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, పోరిక రమేష్ నాయక్, గుగులోత్ గోపి సింగ్ నాయక్, భూక్య కిరణ్ నాయక్, పోరిక విజయ్ కుమార్ నాయక్, పోరిక హనుమంతు నాయక్, మాలోత్ రఘు రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# సీఎం అయినా పీఎం అయినా అరెస్టయితే ఔట్

**30 రోజులు జైల్లో ఉంటే పదవి ఊడినట్లే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రులకూ వర్తింపు**
**ఐదేళ్లు, ఆపై శిక్ష పడే క్రిమినల్ కేసుల్లోనే.. రాజ్యాంగ సవరణకు కేంద్రం సమాయత్తం**
**నేడు లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టనున్న షా. అనంతరం పార్లమెంటరీ కమిటీకి**
**విపక్ష ప్రభుత్వాలను కూల్చే కుట్ర. ఎన్డీఏ ముఖ్యమంత్రులను ముట్టుకోరుకాంగ్రెస్**

**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఐదు సంవత్సరాలు, అంతకు మించి శిక్షపడే అవకాశమున్న తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి 30 రోజులు జైల్లో ఉండే మంత్రులను 31వ రోజు పదవి నుంచి తొలగించే కీలక బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్రంలో ప్రధానమంత్రి సహా మంత్రులంతా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహా మంత్రులంతా ఈ బిల్లు పరిధిలోకి వస్తారు. మంత్రిమండలి ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలకూ వర్తించే విధంగా బిల్లును రూపొందించారు. నేరారోపణలతో అరెస్టయిన మంత్రులు రాజీనామా చేయాలని ఏ చట్టంలోనూ, రాజ్యాంగ నిబంధనల్లోనూ లేదు. కానీ, రాజీనామా చేయడం సంప్రదాయంగా వస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ గత ఏడాది మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ తొలిసారిగా ఈ సంప్రదాయాన్ని ఉల్లంఘించారు. జైలు నుంచే ప్రభుత్వ పాలన చేసేందుకు ప్రయత్నించి సుప్రీంకోర్టు చేతిలోనూ చీవాట్లు తిన్నారు. తమిళనాడులోనూ అరెస్టయిన మంత్రి సెంథిల్ బాలాజీ విషయంలో సుప్రీంకోర్టు చీవాట్లు వేయాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కావొద్దన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తాజా బిల్లును తీసుకొస్తోందని భావిస్తున్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బుధవారం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెడతారు. అవి 1) నూటా ముప్పయవ రాజ్యాంగ సవరణ బిల్లు 2) కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ బిల్లు 3) జమ్మూ కశ్మీరు పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు. మూడు బిల్లులూ అరెస్టయిన మంత్రులను తొలగించేందుకు ఉద్దేశించినవి. మొదటిది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినవి కాగా, రెండోది కేంద్ర పాలిత ప్రాంతాలది, మూడోది జమ్మూ కశ్మీరు ప్రభుత్వానికి సంబంధించినది. ఈ మూడు బిల్లులను పార్లమెంటు సంయుక్త కమిటీ పరిశీలనకు పంపాలని అమిత్‌షా తీర్మానాన్ని కూడా పెడతారు. ఈ బిల్లుల ప్రకారం వరుసగా 30 రోజులపాటు జైల్లో ఉన్న మంత్రి రాజీనామా చేయకపోతే 31వ రోజు ఆటోమాటిక్‌గా అతని పదవి రద్దవుతుంది. అయితే, ఆ నేరం ఐదు సంవత్సరాలు, అంతకు మించి శిక్షపడే అర్హత ఉన్న నేరమై ఉండాలి. ఏకంగా ప్రధానమంత్రి పదవిని కూడా




చేయబోయే చట్టం పరిధిలోకి తీసుకురావడం చర్చనీయాంశం అయ్యింది.

విపక్షాలను బలహీనం చేసే కుట్ర కాంగ్రెస్

ప్రభుత్వం ప్రకటించిన మూడు బిల్లులను తప్పుడు కేసుల ద్వారా ముఖ్యమంత్రులను తొలగించి, విపక్షాలను బలహీనం చేసే కుట్రతో రూపొందించారని కాంగ్రెస్ ఆరోపించింది. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా తప్పుడు కేసులు పెట్టించి, విపక్ష ముఖ్యమంత్రులను జైలుపాలు చేసే కుట్రలో భాగంగా ఈ బిల్లులు తెస్తున్నారని మండిపడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించలేని పరిస్థితుల్లో విపక్ష ముఖ్యమంత్రులను తొలగించడం ద్వారా అక్కడ అధికారాన్ని చేజిక్కించుకొనే కుట్ర చేయడమే ఈ బిల్లుల ఉద్దేశమని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ అన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ ముఖ్యమంత్రిని ఒక్కరిని కూడా ముట్టుకోరని వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఆయన ట్వీట్ చేశారు. రాహుల్‌గాంధీ ఓట్ అధికార యాత్ర నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ బిల్లులను తీసుకొస్తున్నారని అన్నారు.

# ది గ్రేట్ హిమాలయన్ ట్రయల్ పర్వతాన్ని అధిరోహించనున్న హరీష్ మౌంటైనర్.





మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 20 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని పిల్లిగుండ్ల తండా వాసి నిరుపేద గిరిజన (లంబాడీ)కులానికి చెందిన గూగులోతు విజయ కిషన్ దంపతుల కుమారుడు హరీష్ మౌంటైనర్, దామరవంచ గిరిజన గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తరుణంలో రాక్ క్లైంబింగ్ సాహస క్రీడల గురించి వార్తాపత్రికల్లో చదివి టివి ఛానల్స్ ద్వారా ఆకర్షితుడై శిక్షణ కోసం భువనగిరిలోని రాక్ క్లైంబింగ్ స్కూల్ లో ట్రైనింగ్ తీసుకొని ప్రాథమిక రాక్ క్లైంబింగ్ కోర్సు పూర్తిచేసి ఇంటర్మీడియట్ రాక్ క్లైంబింగ్ కోర్సు చేసి మొదటి స్థానం సాధించి పర్వతారోహణ శిక్షాన కోసం సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ టూరిజం సెంటర్ అకాడమీలో శిక్షణ తీసుకొని పర్వతారోహణ కోర్సు పూర్తి చేసి బెస్ట్ రోప్ లో గోల్డ్ మెడల్ అవార్డును సాధించరు. గుజరాత్ ప్రభుత్వ ఇన్స్టిట్యూట్, స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ రాక్ క్లైంబింగ్ కోర్సు ను పూర్తి చేసి అడ్వాన్స్డ్ రాక్ క్లైంబింగ్ కోర్సులో 3 బంగారు పతకం తో పాటు 3 కాంస్య పతకలు సాధించి ఉత్తమ ట్రైనీ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా గుగులోత్ హరీష్ మౌంటైనర్ మాట్లాడుతూ నేపాల్ దేశంలోని మౌంట్ చ్చుకుంగిరి, మౌంట్ కలపత్తర్, మౌంట్ ఆమదబ్లం, మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు శిఖరాలను అధిరోహించి నామ్చే నుండి నామ్చే వారు మూడు దేశాల సరిహద్దు ప్రాంతం 4 పర్వతాలను అధిరోహించి ప్రపంచం లోని భారత దేశ గౌరవాన్ని చాటలని నేపాల్ దేశంలోని అత్యంత పొడువైన ధి గ్రేట్ హిమాలయన్ ట్రయిల్ 1700 కిలో మీటర్లు పర్వతంను ఎక్కే రికార్డు సృష్టించే తొలి తొలి భారతీయుడిగా చరిత్రలో నిలిచిపోవాలని మౌంటైనర్ హరీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌంటైనర్ లను సహాయ సహకారాలు అందించాలని దేశంలోనే రాష్ట్ర ఖ్యాతిని నిలిపే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు....

# "కుటుంబం పట్టించుకోని వాడు ఉద్యోగం ఏం చేసినా వృధానే" పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సంచలన తీర్పు

**పెద్దపల్లి ప్రతినిధి, నివాస్ న్యూస్ – ఆగస్టు 20:**

"కుటుంబమే మూలం – ఉద్యోగం దాని పువ్వు" అని వేమన అన్నట్లే, కుటుంబం పట్ల నిర్లక్ష్యం చూపిన ఉద్యోగిపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గట్టి చర్యలు తీసుకున్నారు. ఉద్యోగం అంటే కేవలం వేతనం సంపాదించడం కాదని, ఆ సంపాదనతో కుటుంబాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు.

కుటుంబం నిర్లక్ష్యం – ఉద్యోగం సస్పెన్షన్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టు కె. రవీందర్, తన భార్య పిల్లల పట్ల నిర్లక్ష్యం చూపుతూ తరచూ గృహహింసకు పాల్పడుతున్నాడని అతని భార్య కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసింది.

సఖి కేంద్రం సిబ్బంది పలుమార్లు కౌన్సెలింగ్ చేయడానికి ప్రయత్నించినా రవీందర్ సహకరించలేదు.

గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు పంపినా, ఆయన హాజరుకాలేదు.

దీనిపై స్త్రీ – శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక సమర్పించగా, కలెక్టర్ కోయ శ్రీహర్ష దానిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ సేవా నియమావళి ప్రకారం భార్యా పిల్లల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

కలెక్టర్ సందేశం

"ఉద్యోగం వేతనం సంపాదించే మార్గం మాత్రమే కాదు, ఆ వేతనంతో భార్యా పిల్లల బాగోగులు చూసుకోవడం ఉద్యోగి ప్రధాన బాధ్యత. కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తూ పనిచేస్తే, అది సేవకు మచ్చ అవుతుంది" అని కలెక్టర్ హెచ్చరించారు. "జీవితమే యజ్ఞం – కుటుంబమే ఆ యజ్ఞశాల" అని శ్రీశ్రీ రాసిన పంక్తులను ఉదహరిస్తూ, కుటుంబ బంధాలను విస్మరించినవాడిని సమాజమే ప్రశ్నించాల్సిన పరిస్థితి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజా – మేధావుల స్పందన

"ఇలాంటి కలెక్టర్లు ఉంటే కుటుంబాలు అనాధలు కావు" అని ప్రజాసంఘాలు ప్రశంసించాయి.

"ఒక మనిషి ఇంట్లో దీపం ఆరిపోతే, అతని ఉద్యోగం వెలుగులు వెలిగినా అర్థం ఉండదు" అని సామాజిక వేత్తలు వ్యాఖ్యానించారు.




"ఉద్యోగం ఒక పేజీ అయితే – కుటుంబమే ఆ పుస్తకానికి శీర్షిక" అని మేధావులు విశ్లేషించారు.

విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు కలెక్టర్ని అభినందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్షను కొనియాడారు.

కుటుంబపు ఆనందపు హరివిల్లే సక్రమంగా పనులు నిర్వర్తించే కార్యాలయం

ఈ ఘటన మరోసారి మనందరికీ గుర్తు చేస్తోంది

ఉద్యోగం అనేది కేవలం కార్యాలయపు బాధ్యత కాదు, కుటుంబం అనే చిన్న సమాజాన్ని నిలబెట్టే యజ్ఞం కూడా.


"కుటుంబం పట్టించుకోని వాడు – ఉద్యోగం ఏం చేసినా వృధానే" అనే వేమన వాక్యం నేటి కాలానికి సజీవ సాక్ష్యం అవుతోంది.

# సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.150 కోట్లు మంజూరు



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 20**

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర కోసం రూ.150 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న మేడారం మహా జాతర గతంలో ఎన్నడూ లేని విధంగా మేడారం మహా జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Tribal Welfare Department – Budget Estimates 2025-26 – Administrative sanction for an amount of Rs.150,00,00,000/- (Rupees One Hundred Fifty Crore Only) to the Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad – Accorded.

TRIBAL WELFARE (BUD. & EDN.) DEPARTMENT

G.O.Rt.No.239 Dated: 19-08-2025.
Read:-

BRO.No.1175, Finance (SCSDF & STSDF) Department, dated 14.08.2025.

* * *

ORDER:

In pursuance of the Budget Release Order issued in the BRO read above, Government hereby accord administrative sanction to the Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad for release of an amount Rs.150,00,00,000/- (Rupees One Hundred Fifty Crore Only) Scheme from the BE provision 2025-26 Sri Sammakka Saralama Jathara Medaram Maha Jathara Celebrations to be performed from 28.01.2026 to 31.01.2026 in relaxation of Quarterly Regulation Order under the following schemes.

(Rs.in Lakhs)

| S. No | Head of Account | Charged/ Voted | Provision in BE 2025-26 | Additional Amounts Sanctioned | Amounts Reappropriated authorized | Total Provision in BE 2025-26 | Amount Already Authorized | Amount Authorized Now | Balance Amount Available |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| Scheme Name: Works under Medaram Jathara<br>Procedure of Drawl of Funds: LOC<br>Drawing Officer: Concerned DDO<br>Remarks: | | | | | | | | | |
| 1 | 4225-02-800-25-05-530-531 | V | 152,96.00 | 0 | 0 | 152,96.00 | 0 | 150,00.00 | 2,96.00 |
| | TOTAL | | 152,96.00 | 0 | 0 | 152,96.00 | 0 | 150,00.00 | 2,96.00 |

2. As regard to drawal of funds, the Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad shall follow the procedure as envisaged in the above Table. Accordingly, Government hereby authorize the Drawing Officer concerned to draw and incur the expenditure not exceeding the amount sanctioned in column No.9 of the above statement.

3. The Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad shall take necessary action in the matter as per rules in vogue.

4. The Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad is requested to furnish the utilization certificate within the stipulated time.

5. This order is issued, as per instructions issued in U.O.Note No.29875-A/1283/A1/BG.1/2006, Finance (BG.I) Department, dated 25.11.2006 and U.O.No.3242733/96/STSDF/2025 Finance (SCSDF & STSDF) Department, dated 14.08.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.V.S.ALAGU VARSINI
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Commissioner of Tribal Welfare, Telangana, Hyderabad.
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad.
The Director of Works and Accounts, Telangana, Hyderabad.
The Pay and Accounts Officer Telangana, Hyderabad.
The Accountant General (Civil Audit-I), Telangana, Hyderabad.

(p.t.o.)

# ఆదివాసీ హక్కుల కోసం ఉమ్మడి వరంగల్‌లో ఐక్య వేదిక

**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ , ఆగస్టు 20:**

ములుగు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం రాబోయే 24వ తేదీ ఆదివారం వరంగల్ అంబేద్కర్ భవన్‌లో జరగబోయే వేదిక బహిరంగ సభ విజయవంతం చేయడానికై నిర్వహించబడింది. కార్యక్రమానికి వేదిక అధ్యక్షుడు రమేష్ చందర్ అధ్యక్షత వహించగా, భారత బచావో నాయకులు వెంగళరెడ్డి, ట్రైబల్ జేఏసీ నాయకుడు ఉదయసింగ్, పౌరహక్కుల సంఘం ప్రతినిధి సారంగపని, ముస్లిం మైనార్టీ నుండి రాజమహ్మద్, ప్రజా సంఘాలు జేఏసీ ములుగు తరపున ముంజల బిక్షపతి, తెలంగాణ ఉద్యమ కారుల వేదిక నుండి చంటి భద్రయ్య, డీటీఫ్ నాయకులు విజయ్, చాప బాబు, గుగ్గిళ్ల సాగర్, ఓదెల మురళి, కొండగొర్ల రాజేష్, మొగిలిచర్ల రమేష్, గుండామీద వెంకటేశ్వర్లు, బూతుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ప్రజల ఆవేదన

ప్రసంగకులు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ఆదివాసీ ప్రజల హక్కులను రోందిస్తున్నాయంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు, అడవులు, సంపదను రక్షించుకోవాలని ప్రశ్నించినప్పుడు, ఆదివాసీ ప్రజలపై, నాయకత్వంపై ఉక్కుపాదం మోపడం, దమనకాండకు దిగడం తీరని అన్యాయం అని పేర్కొన్నారు.

నాయకులు స్పష్టం చేస్తూ

దండకారణ్యంలో ఆదివాసీలపై అప్రతిహతంగా జరుగుతున్న హింసను ఖండించారు.

చట్టాలకే తూట్లు పొడుస్తూ, పెట్టుబడిదారీ వర్గాలకు లక్షల కోట్లు విలువైన



ఖనిజ సంపదను అప్పగించడం ద్వారా ఆదివాసీ జాతి హననానికి పాల్పడుతున్నారని విస్ఫోటకంగా విమర్శించారు.

జాతీయ స్థాయిలో పోరాట వేదిక

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో కూడా ఆదివాసీ హక్కుల కోసం సంఘీభావ వేదికను నిర్మించడం ఒక చారిత్రక అవసరమని వక్తలు ఉద్ఘాటించారు.

24న చలో వరంగల్ సభ:

ఈ నెల 24న వరంగల్ అంబేద్కర్ భవన్‌లో జరగబోయే వేదిక బహిరంగ సభలో వేలాదిగా ఆదివాసీలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బుద్ధిజీవులు తరలివచ్చి ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా ఐక్యంగా గొంతు కలపాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నేడు హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావుల పిటిషన్ల విచారణ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 20 తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావుల పిటిషన్లపై ఇవాళ(బుధవారం) విచారణ జరిగే అవకాశం ఉంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను సవాస్ చేస్తూ.. కేసీఆర్, హరీష్ రావులు రెండు పిటిషన్లు ధాఖలు చేశారు. కాళేశ్వరం నివేదికలో సూత్రధారులుగా ఇరువురి పేర్లను ఘోస్ కమిషన్ ప్రస్తావించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావుల పిటిషన్లపై ఇవాళ(బుధవారం) హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ.. కేసీఆర్, హరీష్ రావులు రెండు పిటిషన్లు దాఖలు చేశారు. కాళేశ్వరం నివేదికలో ముఖ్య సూత్రధారులుగా ఇరువురి పేర్లను ఘోస్ కమిషన్ ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వారు హైకోర్టులో పిటిషన్లు ధాఖలు చేశారు.




కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి వరదలై పారిందని ఘోష్ కమిషన్ నివేదిక కుండబద్దలు కొట్టింది. దీనంతటికీ కేసీఆర్ పూర్తి బాధ్యుడని సూటిగా చెప్పింది. బ్యారేజీల కుంగుబాటు వ్యవహారం అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగింది కాబట్టే ఆ ప్రాజెక్టు మాటున సాగిన దారుణాలు బయటికి వచ్చాయి. ఒక ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఆద్యంతం తానే అయి పాత్ర పోషించడంతో ఈ అంశం చర్చనీయాంశం అయింది. మేడిగడ్డ బ్యారేజీని ఎక్కడ కట్టాలో నిర్దేశించింది కేసీఆర్. ఎలా కట్టాలీ, ఎంత నీరు నిల్వ చేయాలీ, ఎలా నిర్వహించాలి అన్న విషయాలతో పాటు, ప్రాజెక్టు ఆర్థిక అంచనాలను మార్చేసింది కూడా ఆయనే. సెంట్రల్ వాటర్ కమిషన్, హైపవర్ కమిటీ నిపుణుల సూచనల్ని నామమాత్రంగా కూడా పట్టించుకోలేదని నివేదికలో చెప్పుకొచ్చారు.

అయితే.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని హరీష్ రావు ఆరోపించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. గతంలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్‌పై కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లి రిలీఫ్ పొందారు. కాగా, ఇప్పుడు కాళేశ్వర కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీష్ రావుల హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇవాళ పిటిషన్ల విచారణ ప్రాధాన్యతను సంతరించుకుంది..

# ఉచిత ఆర్‌టీసీ బస్సు సౌకర్యం తిరుమల కొండ పైవరకు పొడిగింపు కొనకళ్ల నారాయణరావు

**ఈ నెల 15 నుంచి ఏపీలో 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్‌టీసీ బస్సు సౌకర్యం**
**ఈ పథకానికి అపూర్వ స్పందన వస్తుందన్న ఏపీఎస్‌ఆర్‌టీసీ ఛైర్మన్**
**ఇప్పుడు తిరుమల కొండ పైవరకు కూడా ఈ సౌకర్యం వర్తింపు**
**అయితే ఘాట్ రోడ్డు కారణంగా సిటింగ్ వరకే అనుమతి ఇస్తున్నామన్న కొనకళ్ల**

**తిరుమల తిరుపతి నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఈ నెల 15 నుంచి ఏపీలో 'స్త్రీ శక్తి' పేరుతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్‌టీసీ బస్సు సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సౌకర్యాన్ని తిరుమల కొండ పైవరకు పొడిగించినట్లు ఏపీఎస్‌ఆర్‌టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడించారు. అయితే, ఘాట్ రోడ్డు కారణంగా సిటింగ్ వరకే అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. నిన్న కృష్ణా జిల్లా అవనిగడ్డ బస్సు డిపోను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం కే వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. 'స్త్రీ శక్తి'-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి అపూర్వ స్పందన వస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఈ నెల 16న 10 లక్షల మంది, 17న 15 లక్షల మంది, 18న 18 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని కొనకళ్ల నారాయణరావు చెప్పారు. ఈ స్కీమ్ ద్వారా మహిళలకు రోజుకు రూ. 6.30 కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రధానంగా చిరు ఉద్యోగాలు చేసేవారు, ఆసుపత్రులకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. అంతకుముందు ఆయన పలువురు మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. ఆధార్ కార్డులు పరిశీలించి వారికి ఉచిత ప్రయాణ టికెట్లు అందజేశారు.




# ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన చైనా విదేశాంగ మంత్రి

**ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం**
**సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు**
**ఉద్రిక్తతలు తగ్గించి, ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం**
**భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ**
**షాంఘై సహకార సంస్థ సదస్సు ముందు ఈ పర్యటనకు ప్రాధాన్యం**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.



# శ్రీ సత్యసాయి జిల్లాలో ఇద్దరు ఎస్.ఐ.లకు అటాచ్ మెంట్ బదిలీలు

C.No.4064/A1/DPO-SSSD/2025

Office of the Superintendent of Police,
Sri Sathya Sai District, Puttaparthi
Dt.19.08.2025

**ATTACHMENT OF SUB-INSPECTORS OF POLICE**

Sub:- Police Department – Sri Sathya Sai District, Puttaparthi– Temporary attachments of certain Sub-Inspectors of Police (Civil)– Instructions issued - Regarding.

* * *

The following Sub-Inspectors of Police (Civil) are attached to Sri Sathya Sai District. In this connection, they are temporarily attached to the places mentioned against each on administrative grounds.

| S. No | Rank and Genl. No. | Name of the Sub-Inspector | Present place of working | Attached place |
|---|---|---|---|---|
| 1 | RPSI 382 | G. Ramachandraiah | V.R., Sri Sathya Sai District, Puttaparthi | Gorantla UPS |
| 2 | RPSI 688 | G. Balaraju | V.R., Sri Sathya Sai District, Puttaparthi | Dist. Spl. Branch, Sri Sathya Sai District, Puttaparthi. |

In this regard, the above Sub-Inspectors of Police (Civil) are hereby relieved with instructions to report at their new places of attachment and inform their dates of relief to all concerned.

Further, the Sub Divisional Police Officer, Penukonda is requested to inform the date of joining of the RPSI noted at S.No.01 and Inspector of Police, Dist. Spl. Branch, Sri Sathya Sai District, Puttaparthi is instructed to inform the date of joining of the RPSI noted at S.Nos.02 to this office for taking further necessary action.

Superintendent of Police,
Sri Sathya Sai District
Puttaparthi.

To
Sri G. Ramachandraiah, RPSI 382 and G. Balaraju, RPSI 688 through the Inspector of Police, District Special Branch, Sri Sathya Sai District, Puttaparthi.
Copy to the Inspector of Police, District Special Branch, Sri Sathya Sai District, Puttaparthi.
Copy to the Inspector of Police, Gorantla UPS, Sri Sathya Sai District.
Copy to the SDPO, Penukonda.
Copy to the A2, A3, A5, A6, P1, P2, P3 and P4 Seats, DPO, Sri Sathya Sai District, Puttaparthi.
Copy with compliments to the Deputy Inspector General of Police, Ananthapuramu Range, Ananthapuramu for information.
Copy with compliments to the Deputy Inspector General of Police, Kurnool Range, Kurnool for information.

**సత్యసాయి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ వి.రత్న తక్షణం కేటాయించిన స్థానాల్లో చేరిపోవాలని ఆదేశం..

# అంతర్ జిల్లా బదిలీల సమాచారం

-Memo No.1225245/Ser.II/A.2/2020-1, Dt: 20.08.2025

GOVERNMENT OF ANDHRA PRADESH
SCHOOL EDUCATION(SERVICES.II) DEPARTMENT

Memo No.1225245/Ser.II/A.2/2020-1, Dated. 20.8.2025

Sub: School Education Dept. – Inter District Transfer of teachers & Head Masters of School Education Department on spouse and mutual grounds – Proposals called for - Reg.

Ref: Representations [illegible] Cs, Sri Vepada Chiranjeevi, Sri [illegible] ri Bhumireddy Ramgopal Reddy, Sri Kancherla Srikanth, dt:14.8.2025.

The attention of the Director of School Education, A.P. is invited to the reference cited.(Copies enclosed)

2. After careful examination of the requests received from the Hon'ble MLCs in the reference cited, Government has decided to consider to effect inter district transfers of teachers & Head Masters on spouse & mutual grounds in line with the instructions issued by the General Administration (SPF&AC) Department on the said subject from time to time.

3. The Director of School Education, A.P., is, therefore, requested to furnish the inter district transfer proposals in accordance with the guidelines issued in the references cited coupled with requisite information appended to Circular Memo. No.7232/MC-1/2011-1, GA (MC-I) Dept., Dated: 04.08.2011 consists of two formats relates to the applicants working district and the other district to which applicants desire to transfer, duly attested by the D.S.E., A.P.

4. He is permitted to issue suitable instructions in accordance with the provisions contained in rule 5(2)(c) and 5(2)(d) of Andhra Pradesh Public Employment (organization of Local cadres and regulation of Direct Recruitment) Order 1975 and instructions issued thereon by the GAD from time to time, and also to design suitable proforma to collect relevant information in addition to the proformas mentioned in para 3 above, so as to ease out the way to effect the transfers in same management.

5. The Director of School Education, A.P., has further informed that, the proposals on personal grounds / medical grounds for inter district transfers need not be furnished to Government.

KONA SASIDHAR I.A.S
SECRETARY TO GOVERNMENT

To
The Director of School Education, A.P., Vidya Bhavan, Mangalagiri, Guntur District.

//FORWARDED: BY ORDER//
SECTION OFFICER

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

స్పౌస్ – మ్యూచువల్ బదిలీలపై ప్రతిపాదనలు కోరుతున్నారు .

ఎం ఎల్ సి ల అభ్యర్థనల ఆధారంగా, ఒకే మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్న భర్త/భార్యలు మరియు పరస్పర బదిలీలకు సంబంధించి జిల్లాల మధ్య బదిలీల ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రతిపాదనల సమర్పణకు మార్గదర్శకాలు:

రెండు ప్రొఫార్మాలు అవసరం:

1. ఉపాధ్యాయుడు/హెడ్‌మాస్టర్ ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా వివరాలు
2. బదిలీ కావలసిన జిల్లా వివరాలు

ఈ రెండు DSE, A.P. ద్వారా అటెస్టు చేయబడాలి.

- Circular Memo No.7232/MC-1/2011-1, GA Dept, Dt 04.08.2011 ప్రకారం వివరాలు ఇవ్వాలి అవసరమైతే, Rule 5(2)(c) & 5(2)(d) ప్రకారం కొత్త ప్రొఫార్మాలు రూపొందించవచ్చు వ్యక్తిగత లేదా వైద్య కారణాలపై బదిలీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపకూడదు. గమనిక: – ఈ బదిలీలు జిల్లాల మధ్య మాత్రమే వర్తిస్తాయి. లో పనిచేస్తున్నవారికి మాత్రమే వర్తిస్తుంది.

# ఫలించిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల యూరియా పోరాటం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్ట్ 20 తెలంగాణ రాష్ట్రానికి ఈ వారంలో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ ఆమోదం కర్ణాటక నుంచి 10800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం ఈ వారంలో మరో మూడు షిప్ మెంట్ ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కు ఆదేశాలు యూరియా కొరత పై పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసి తెలంగాణ రైతాంగం యూరియా కష్టాల పై దేశానికి తెలిసేలా చేసిన ఎంపీలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అభినందనలు ప్రతిపక్ష పార్టీ రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రల పట్ల




రైతాంగం ఆలోచన చేయాలి తెలంగాణ కు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు తెలంగాణ రైతాంగం శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతాంగం కు ఎల్లపుడు ప్రభుత్వం అండగా ఉంటుంది.

# వెబ్ సైట్‌లో ఏపీ డీఎస్సీ మెరిట్ లిస్ట్?

AP DSC

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

డీఎస్సీ 2025 నియామకాలకు కీలక నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం రోస్టర్ పాయింట్స్‌కి అనుగుణంగా ఎంపికైన అభ్యర్థులకు సమాచారం రేపటి నుంచి సర్టిఫికెట్ల పరిశీలన డీఎస్సీ 2025 నియామకాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మెరిట్ లిస్ట్‌ను వెబ్‌సైట్‌లోకి విడుదల చేసింది. నేడు ఎంపిక జాబితాను సిద్ధం చేసి, రోస్టర్ పాయింట్ల ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు అధికారులు సమాచారం అందించనున్నారు. అభ్యర్థుల మొబైల్ ఫోన్‌లకు నేరుగా సమాచారం ఇవ్వనున్నారు. రేపటి నుంచి (ఆగస్టు 21) ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 5 నాటికి పాఠశాలల్లో కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి మెగా డీఎస్సీ 2025 నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఏపీలో తొలగించిన దివ్యాంగుల పెన్షన్ల వారికి మరో అవకాశం



**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఏపీలో పెన్షన్ కు అనర్హులుగా నోటీసులు అందుకున్న దివ్యాంగులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. తాము పెన్షన్కు అర్హులమని భావించే వారు వెంటనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. సమీపంలోని ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. అర్హుల గుర్తింపులో అక్రమాలు జరిగాయని, నోటీసులు అందుకున్నవారు సదరం శిబిరాల్లో మరోసారి వైకల్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# ఢిల్లీ ఆన్లైన్ గేమింగ్ బిల్లుకు లోక్ సభ ఆమోదం.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ పై నిషేధం విధించిన కేంద్రం. విపక్షాల నిరసనల మధ్య బిల్లుకు ఆమోదం తెలిపిన లోక్ సభ. లోక్ సభ రేపు ఉదయం 11 గంటల వరకు వాయిదా.

# చూపు మందగించిందని డాక్టర్ దగ్గరికి వెళితే కంట్లో పాములాంటి పరాన్నజీవి.. షాకైన వైద్యులు!

**పరీక్షలో కంటి లోపల నెమ్మదిగా కదులుతున్న పురుగు గుర్తింపు**
**పచ్చి లేదా సరిగా ఉడకని మాంసం తినడమే కారణమని నిర్ధారణ**
**సాధారణంగా పిల్లులు, కుక్కలలో కనిపించే పరాన్నజీవిగా వెల్లడి**
**అరుదైన ఆపరేషన్ చేసి పురుగును విజయవంతంగా తొలగించిన వైద్యులు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20 చూపు మందగించిందని ఓ వ్యక్తి కంటి డాక్టర్‌ను సంప్రదించగా, పరీక్షించిన వైద్యులు షాక్‌కు గురయ్యారు. అతని కంటి లోపల ఒక పరాన్నజీవి నెమ్మదిగా కదులుతుండటాన్ని గుర్తించారు. మధ్యప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతానికి చెందిన 35 ఏళ్ల వ్యక్తికి ఎదురైన ఈ వింత అనుభవం వైద్య శాస్త్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ అరుదైన కేసుకు సంబంధించిన వివరాలను ప్రఖ్యాత 'న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' ప్రచురించింది. బాధితుడు కళ్లు మసకబారుతున్నాయని చెప్పడంతో వైద్యులు అతనికి ఫండోస్కోపీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో కంటి వెనుక భాగంలో ఒక పురుగు నెమ్మదిగా కదులుతున్నట్లు స్పష్టంగా కనిపించింది. పరిశోధనలో దానిని 'గ్నాథోస్టోమా స్పినిగెరమ్' అనే పరాన్నజీవిగా గుర్తించారు. సాధారణంగా ఈ రకం పురుగులు పిల్లులు, కుక్కల వంటి జంతువులలో కనిపిస్తాయి. సరిగా ఉడకని చేపలు, కోడి మాంసం, పాములు లేదా కప్పల మాంసం తినడం ద్వారా ఇది మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తుందని



వైద్యులు తెలిపారు. బాధితుడు కూడా గతంలో సరిగా ఉడకని మాంసం తిన్నట్లు అంగీకరించాడు.

శరీరంలోకి ప్రవేశించిన ఈ పరాన్నజీవి, రక్త ప్రవాహం ద్వారా కంటికి చేరినట్లు వైద్యులు భావిస్తున్నారు. వెంటనే అతనికి 'పార్స్ ప్లానా విట్రెక్టమీ (పీపీవీ)' అనే ప్రత్యేకమైన శస్త్రచికిత్స చేసి, కంటిలోని పురుగును విజయవంతంగా తొలగించారు. అనంతరం దానిని మైక్రోస్కోప్ కింద పరీక్షించి గ్నాథోస్టోమాగా నిర్ధారించారు.

అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ నిపుణుడు డాక్టర్ అబ్దిశ్ భవ్సర్ మాట్లాడుతూ.. "ఇలాంటి పరాన్నజీవులు కంటి రెటీనాలోకి చేరితే తీవ్ర నష్టం కలిగిస్తాయి. కొన్నిసార్లు శాశ్వతంగా చూపును కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది" అని హెచ్చరించారు. ఆహార పదార్థాలను, ముఖ్యంగా మాంసాహారాన్ని బాగా ఉడికించి తినడం ద్వారా ఇలాంటి ప్రమాదాల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# లేడీ డాన్ అరుణ 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 20**

లేడీ డాన్ నిడిగుంట అరుణ కు 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయస్థానం మరి కొద్ది సేపట్లో నెల్లూరు కోర్టు నుండి జైలు కు తరలించనున్న పోలీసులు

# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ ఆగస్టు జీతంతో 80% బోనస్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ (Infosys) ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఏప్రిల్–జూన్ త్రైమాసికానికి గానూ పనితీరు ఆధారిత బోనస్‌లను ప్రకటించింది.

# హౌసింగ్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

సమీక్షలో పాల్గొన్న మంత్రులు పార్థసారథి, నారాయణ. 2029 నాటికి ఏపీలో ఇల్లు లేని వాళ్లు ఉండకూడదు. ఇప్పటి వరకు 2.81 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. సెప్టెంబర్ నాటికి మరో 3 లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం. వచ్చే 2 ఏళ్లలో 9 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తాం. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణం నిలిపివేసింది. 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయి. త్వరలో టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తాం : మంత్రి నారాయణ

# ఆసియా కప్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

వచ్చే నెల 9వ తేదీ నుండి దుబాయ్‌లో జరగనున్న ఆసియా కప్‌కు 15 మంది సభ్యులతో జట్టును ప్రకటించిన బీసీసీఐ సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, శివం దూబే, జితేష్, రింకూ సింగ్, చక్రవర్తి, అక్షర్ పటేల్, బుమ్రా, అర్షదీప్, కుల్దీప్, హర్షిత్ రాణా

# శ్రీరామ క్లోరో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో నూతన (ఐఎన్ టి యు సి) కార్యవర్గం



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 20**

సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి పారిశ్రామికవాడలో శ్రీరామ క్లోరో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు అధ్యక్షులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన సలహాదారుడు దమ్మగొని రవీందర్ గౌడ్. సలహాదారులు సయ్యద్ రహూఫ్ శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశ్రామికవాడలో కార్మికుల పక్షాన వారి సమస్యలను పరిశ్రమ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు వేతన పరంగా సమస్యలపరంగా పరిష్కరిస్తూ అండగా యూనియన్ ఉంటుందని తెలిపారు. అలాగే పరిశ్రమ నుంచి చట్టపకారం రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ వచ్చే విధంగా కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు..

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్లుగా ఐటి అభివృద్ధి కోసం చంద్రబాబు చేస్తున్న కృషిని మేం చూస్తున్నాం టాటా చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 20**

అప్పుడూ ఆయనతో కలిసి పని చేసాం, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో కూడా ఆయనతో కలిసి పని చేస్తున్నాం. చంద్రబాబు విజన్‌కి తోడుగా, టాటా గ్రూప్ ఉండటం సంతోషం : టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్.

# కాంగ్రెస్ నాయకులకు బీసీల మీద ప్రేమ ఉంటే ఉప రాష్ట్రపతి అభ్యర్థిని బీసీ వ్యక్తినే ఎందుకు పెట్టలేదు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

బీసీల మీద ప్రేమ అనుకుంటూ కాంగ్రెస్ దొంగ డ్రామాలు చేస్తుంది కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే.. తెలంగాణను రెండు ముంచిన పార్టీలే మాకు ఢిల్లీలో ఎవరూ బాసులు లేరు.. మేము ఏ కూటమిలో లేము మాకు తెలంగాణ ప్రజలు బాసులు – కేటీఆర్

# రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్



**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 20**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు, రికార్డుల్లో తప్పులను సవరించేందుకు ఒక వ్యక్తి వద్ద రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవి బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

# మంగళగిరి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 20**

రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ – దేశానికి ఏదైనా చేయాలని రతన్ టాటా తపించేవారు – హైదరాబాద్ ఐటీ అభివృద్ధికి రతన్ టాటా తన సూచనలను నాతో పంచుకున్నారు – సమాజసేవకు రతన్ టాటా జీవితాంతం కృషి చేశారు ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు–రతన్ టాటా మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నాం – ప్రతి కుటుంబం నుంచి ఎంట్రప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం – గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని కృషి చేశాను – సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సందప వస్తుంది –ర్పాటు చేశాం – గత 10 ఏళ్లలో 11వ ఆర్థికవ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించాం – త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్నాం –సంపద సృష్టిస్తే.. ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది.. సంక్షేమం చేయవచ్చు – కమ్యూనిజం, కేపటలిజం ఏమీ ఉండదు.. టూరిజమే ఉంటుంది – ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యం – ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం – ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త ఉండాలనేదే లక్ష్యం – పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి – గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనే లక్ష్యంతో పనిచేశాం – రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం – ఇన్నోవేషన్ హబ్ లను రతన్ టాటా పేరుతో ప్రారంభించాలని నిర్ణయించాం – నేను, లోకేష్ రాజకీయాల్లో బిజీగా ఉన్నాం– మా ఇంటి నుంచి భువనేశ్వరి, బ్రహ్మణి వ్యాపారాన్ని సమర్థంగా నిర్వర్తిస్తున్నారు – అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివృద్ధి చెందుతుంది – పారిశ్రామికవేత్తలుగా రికార్డు స్థాయిలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ శుభాకాంక్షలు : సీఎం చంద్రబాబు

# మద్యం మత్తులో ఫారెస్ట్ అధికారులను కొట్టిన శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**శ్రీశైలం నివాస్ న్యూస్**

ఆగస్టు 20 రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సిబ్బందిని అడ్డుకుని చెక్ పోస్ట్ వద్దే డ్రైవర్ పై దాడి చేసిన టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ట్రైబల్ సిబ్బంది తనను కలవడానికి రావడం లేదని.. రోజు తన ఇంటికి వచ్చి హాజరు వేయించుకోవాలని హెచ్చరిక మీ అంతు చూస్తా అంటూ సిబ్బందిపై తీవ్ర పదజాలంతో దుర్భాషలాడిన ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారుల నుంచి వాహనం లాక్కుని.. వారిని బలవంతంగా వాహనంలోకి ఎక్కించుకుని శ్రీశైలం అంతటా తిప్పిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనంతరం తన గెస్ట్ హౌస్‌కి తీసుకువెళ్లి అనుచరులతో కలిసి సిబ్బందిపై దాడి ఎమ్మెల్యేనే తమపై దాడి చేస్తే, తాము ఎలా విధులు నిర్వహించాలని సిబ్బంది ఆవేదన సీసీటీవీ



ఫుటేజ్ విడుదల చేసిన అధికారులు. ఫారెస్ట్ అధికారులు రామానాయక్, గురవయ్య, మోహన్ కుమార్, కరీముల్లాలపై దాడి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్.

# దట్ ఈజ్ ఫ్రీ బస్ ఫ్రీ డోంట్ వర్రీ



**అనంతపురం జిల్లానివాస్ న్యూస్ ఆగస్టు 20**

దుర్వినియోగంలో ఫ్రీ బస్. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫ్రీ బస్ పథకం పై మహిళా రీల్ సోషియల్ మీడియా ఫ్రీ బస్ వీడియో వైరల్. ఏపీలో ఫ్రీ బస్ పథకం ఇతర పనులకు ఉపయోగిస్తున్న పరిస్థితి. అమ్మకు ఇష్టమైన కట్ల పొడి, తమలపాకులు తీసుకురావడానికి వెళ్తున్న అంటు ఆర్టీసీ బస్సు ముందు రీల్ చేసిన యువతి. మీఈ దృశ్యాలు చూసిన పలువురు ప్రజలు ఇలాంటి పనులక ఫ్రీ బస్ అంటు కామెంట్స్ చేస్తున్నారు.

# కృష్ణమ్మ ఉగ్రరూపం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయపురిసౌత్, తాడేపల్లి : కృష్ణానది మరోసారి ఉగ్రరూపం దాల్చడంతో కృష్ణానది తీరప్రాంత ప్రజలకు నాగార్జున సాగర్ డ్యామ్ అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. భారీగా పెరుగుతున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారు. బుధవారం సాయంత్రానికి 20 గేట్లను 13 అడుగులు, 6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 4,28,834 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల ద్వారా భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,20,370 క్యూసెక్కులను, విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 65507 క్యూసెక్కులు, మొత్తం 4,85,872 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 593.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 293.6854 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 32,805 క్యూసెక్కులను, కుడికాల్వ ద్వారా 8023 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 6022 క్యూసెక్కులను, ఎన్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తంగా 4,78,384 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ నుండి దిగువకు విడుదల చేస్తున్నారు.

# సహస్ర హత్య కేసు భవనంలోనే హంతకులు వీడని మిస్టరీ!

**కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో వీడని ఉత్కంఠ**
**నివాసముంటున్న భవనంలోని వారి పనేనని పోలీసుల అనుమానం**
**నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ**
**శరీరంపై 20 కత్తిగాట్లు.. పక్కా ప్రణాళికతోనే హత్యగా నిర్ధారణ**
**ఆర్థిక,వ్యక్తిగత కక్షల కోణంలో ముమ్మరంగా సాగుతున్న దర్యాప్తు**
**సొంతూరులో చిన్నారి అంత్యక్రియలు పూర్తి**



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర (10) హత్య కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. ఈ దారుణానికి పాల్పడింది బయటి వ్యక్తులు కాదని, చిన్నారి నివాసముంటున్న జీప్లస్2 భవనంలోని వ్యక్తులేనని పోలీసులు ఒక అంచనాకు వచ్చారు. భవనం ప్రధాన ద్వారం నుంచి కొత్త వ్యక్తులు ఎవరూ లోపలికి రాలేదని తేలడంతో, దర్యాప్తు మొత్తం భవనంలోని నివాసితులపైనే కేంద్రీకృతమైంది. సోమవారం ఉదయం ఈ దారుణం జరగ్గా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇప్పటివరకు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, విచారణలో ఎలాంటి పురోగతి లభించకపోవడంతో మంగళవారం సాయంత్రం బాలిక తల్లిదండ్రులు కృష్ణ, రేణుకను కూడా పిలిపించి వివరాలు సేకరించారు. ఎవరితోనైనా ఆర్థిక లావాదేవీలు లేదా వ్యక్తిగత కక్షలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం సహస్ర శరీరంపై దాదాపు 20 కత్తి గాయాలున్నాయి. ఒక్క మెడపైనే 10 వరకు పోట్లు ఉండటం హత్య తీవ్రతకు అద్దం పడుతోంది. సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 గంటల మధ్య ఈ ఘాతుకం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఆ సమయంలో చిన్నారి కేకలు విన్నామని పక్క భవనంలోని వారు చెప్పడం దీనికి బలం చేకూరుస్తోంది. ఇది ఆవేశంలో జరిగింది కాదని, బలమైన కక్షతో పక్కా ప్రణాళిక ప్రకారమే హత్య చేశారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ కేసులో భాగంగా భవనంలో నివసించే ఓ యువకుడు చేతబడి నెపంతో హత్య చేశాడనే ప్రచారం జరిగినా, పోలీసులు దానిని ధ్రువీకరించలేదు. సాంకేతిక ఆధారాలపైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలను అనుమానితుల వేలిముద్రలతో సరిపోల్చడం, సెల్ ఫోన్ డేటాను విశ్లేషించడం వంటి పనులను ముమ్మరం చేశారు. మంగళవారం ఉదయం బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా, సహస్ర మృతదేహానికి సోమవారం రాత్రి ఆమె స్వగ్రామమైన సంగారెడ్డి జిల్లా మక్తాక్యాసారంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# మన ఆరోగ్యం పిక్క మన రెండో గుండె..!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

మన ఆరోగ్యం ఇప్పటివరకూ మనలో చాలామందికి తెలియని సంగతి ఒకటి తెల్సుకుందాం రండి...

మనిషికి ఒకటే గుండె ఉంటుందన్నది అందరి అభిప్రాయం కదా. కానీ మన కాళ్లలో మరో రెండు గుండెలు ఉంటాయి.

అవే... మన పిక్కలు.

గుండె ఎలాగైతే రక్తాన్ని అన్ని అవయవాలకూ పంప్ చేస్తుందో... పిక్క కూడా అలాగే రక్తాన్ని పైకి పంప్ చేస్తుంది.

పైగా గుండె నుంచి పంప్ చేసే రక్తం భూమ్యాకర్షణ శక్తి వల్ల మన కాళ్లకు చేరడం ఒకింత సులభం.

కానీ... కాళ్ల నుంచి గుండెకు రక్తం ప్రవహించాలంటే పైవైపునకు అంటే భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేక దిశలో ప్రవహించాలి. అందుకు మరింత శక్తి కావాలి. ఆ శక్తిని సమకూర్చేదే పిక్క.

అందుకే 'పిక్క'ను మన శరీరపు రెండో గుండెకాయగా అభివర్ణిస్తారు.

ఇక భాషాశాస్త్రానికి వద్దాం. గుండెబలం అంటే ఇప్పటివరకూ అర్థం మనోబలం. కానీ పిక్కబలం అంటే అధైర్యం చూపించి పరుగెత్తడం అని అర్థం.

కానీ పిక్క గురించీ, గుండెలా అది నెరవేర్చే విధుల గురించీ వాస్తవం తెలిశాక పిక్కబలమూ ఇంచుమించూ గుండెబలంతో సమానమని మీకు వేరే చెప్పాలా?

**పిక్కకు ఎందుకీ గుండె డ్యూటీలు...?**

మన పిక్కను చూడండి. కాస్త గమనించి చూస్తే అటు ఇటుగా చూడ్డానికి గుండెలా అనిపించదూ? అనిపించడం ఏమిటి, అది నిజంగానే గుండె నిర్వహించే విధులు నిర్వహిస్తుంది.

కారణం... గుండె తన పంపింగ్ ప్రక్రియ ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ రక్తాన్ని సరఫరా చేస్తుంది. దానికో పంపింగ్ ప్రక్రియ ఉంది, పైగా అది శరీరంలో ఎగువన అనువైన ప్రదేశంలో ఉంది. కాబట్టి అన్నివైపులకూ రక్తాన్ని పంప్ చేయడం సులభం. అయితే కాళ్లూ, పాదాలకు చేరిన రక్తం మళ్లీ గుండెకు చేరాలంటే భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా బలంగా పైకి రావాలి. అలా రావడంతో పాటు ఆ రక్తం అదనపు బరువును అంటే ఆక్సిజన్‌నూ, పోషకాలనూ తనతో మోసుకుపోవాలి. అలా చేసేందుకు పిక్క ఉపయోగ పడుతుంది. అందుకే దాన్ని 'కాఫ్ మజిల్ పంప్' (సీఎమ్‌పీ) అంటారు. అంతేకాదు... శరీరానికి రెండో గుండె అనీ, 'పెరిఫెరల్ హార్ట్' అని కూడా అంటారు.

**పిక్క గుండె డ్యూటీలెలా చేస్తుందంటే...**

పిక్కలోని అన్ని కండరాలూ కలిసి ఇలా గుండె విధులు నిర్వహిస్తుంటాయి. అయితే మరీ ముఖ్యంగా ఈ కండరాల్లోని రెండు ప్రధాన కండరాలైన గ్యాస్ట్రోనెమియస్, సోలెయస్ కండరాలు ఈ విధిని నిర్వహించడంలో కీలకంగా తోడ్పడతాయి. ఈ కండరాలు క్రమంగా ముడుచుకోవడం, తెరచుకోవడం (రిలాక్స్‌కావడం) అనే పనిని క్రమబద్ధంగా చేస్తూ రక్తనాళాల్లోని రక్తాన్ని పైకి వెళ్లేలా చేస్తుంటాయి. భూమ్యాకర్షణ కారణంగా రక్తం కిందికి రాకుండా వాల్వ్ (కవాటాల) సహాయంతో మూసుకుపోతూ పైవైపునకే రక్తం ప్రవహించేలా చేస్తుంటాయి.

**ఈ రెండో గుండె సరిగా పనిచేయకపోతే..**

మన శరీరపు రెండో గుండె అయిన పిక్క సరిగా పనిచేయకపోతే అప్పటికే వినియోగితమైన రక్తం కాళ్లలో ఉండిపోతుంది. ఈ రక్తంలో ఆక్సిజన్ అప్పటికే కండరాల వల్ల వినియోగం అయిపోయి ఉండటం వల్ల మళ్లీ కండరాలకు తగినంత ఆక్సిజన్ ఉన్న రక్తం అందదు. దాంతో కండరాలు తీవ్రమైన అలసటకు గురవుతాయి.

**సమస్య ఎవరెవరిలో ఎక్కువ?**

చాలా ఎక్కువ సేపు కదలకుండా కూర్చుని పనిచేసేవారికి (ఆఫీసుల్లో పనిచేసేవారికి లేదా కదలకుండా ఇంటిపట్టునే ఉండేవారికి)ఎక్కువసేపు అదేపనిగా నిల్చొని పనిచేసే వృత్తుల్లో ఉండేవారికి (లెక్చరర్లు, టీచర్లు మొదలైనవారికి) స్థూలకాయంతో బాధపడేవారికి గర్భవతులుగా ఉన్న సమయంలో కొందరు మహిళలకు ఈ సమస్య రావచ్చు.

**సమస్యను అధిగమించడానికి చేయాల్సిందేమిటి?**

క్రమం తప్పకుండా నడవడం (రోజుకు 30 నుంచి 45 నిమిషాల చొప్పున వాకింగ్ చేయాలి. ఇలా వారంలో కనీసం ఐదురోజులైనా నడవడం వల్ల పిక్కతో పాటు శరీరంలోని అన్ని కండరాలకూ వ్యాయామం ఏర్పడి పూర్తి ఆరోగ్యం బాగుంటుంది).

మీ శరీరపు బరువును అదుపులో ఉంచుకోండి. (స్థూలకాయాన్ని తగ్గించుకోండి).

మీ కాళ్లపై రక్తనాళాలు బయటకు కనిపిస్తుంటే... వాటిని అదిమి వేసేలా వీనస్ స్టాకింగ్స్ అనే తరహా సాక్స్ వంటి తొడుగులను ధరించండి. ఇలా కనిపించినప్పుడు వీలైనంత త్వరగా డాక్టర్ సలహా తీసుకోండి.

**పిక్క గుండెలా పనిచేయనందున ఎదురయ్యే సమస్యలివే.**

కాళ్ల చివరలకు రక్తసరఫరా చాలా తక్కువగా జరగడం మనకు వ్యాధి నిరోధకత ఏర్పరిచే లింఫ్ ప్రవాహం నిర్వీర్యం కావడం చెడు రక్తాన్ని తీసుకుపోయే సిరల కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యం తగ్గడం వంటివి జరుగుతాయి. దీనివల్ల ఏర్పడే పరిణామాలివే...

కాళ్లు ఎప్పుడూ అలసటతో ఉండటం కాళ్లూ, పాదాలలో వాపు వేరికోస్ వెయిన్స్ (అంటే కాళ్లపై ఉండే చెడు రక్తాన్ని తీసుకెళ్లే రక్తనాళాలు (సిరలు) ఉబ్బినట్లుగా చర్మం నుంచి బయటకు కనిపించడం)కాలిపై ఏర్పడే పుండ్లు చాలాకాలం పాటు తగ్గకుండా అలాగే ఉండటంకాళ్లు రెండూ అదేపనిగా చకచకా కదిలిస్తూ ఉండే రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ అనే కండిషన్‌తో బాధపడటంకాళ్లలోని సిరల్లో రక్తం గడ్డకట్టడం(డీప్ వీన్ థ్రాంబోసిస్) –డాక్టర్ కె. సుధీర్‌రెడ్డి. చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్, ల్యాండ్‌మార్క్ హాస్పిటల్స్, కేపీహెచ్‌బీ, హైదరాబాద్.

# ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడి




న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

జరగడం కలకలం రేపింది. ఆమెపై ఒక దుండగుడు దాడికి యత్నించాడు. ఫిర్యాదుదారుడిలా వచ్చి సీఎంపై ఏకంగా దాడి చేశాడు. జన్ సున్వాయ్ కార్యక్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే దుండగుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అహ్మద్ బాషాగా పోలీసులు గుర్తించారు. అతనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆగస్టు 22న తెలంగాణ బంద్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

మార్వాడీల దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 22న తెలంగాణ బంద్ కు పిలుపునిస్తున్నట్లు ఓయూ జేఏసీ ప్రకటించింది. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ.. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన మార్వాడీలు తెలంగాణ కుల వృత్తులను దెబ్బతీస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలను మార్వాడీలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మార్వాడీ గో బ్యాక్ అంటూ జేఏసీ నేతలు నినాదాలు చేశారు.


# బుధవారం రోజు ఇండి కూటమి నేతల భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

ఇండి కూటమి నేతలు ఈరోజు పార్లమెంట్ సెంట్రల్ హాల్లో మధ్యాహ్నం 1 గంటకు సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పాల్గొననున్నారు. కూటమిలోని అన్ని పార్టీల మద్దతు సమీకరించుకోవటం, ఉపరాష్ట్రపతి ఎన్నిక వ్యూహాలపై చర్చించనున్నారు. ఆగస్టు 21న జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.

# వివాదాస్పద జ్యోతిష్యుడు వేణు స్వామి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 20

జ్యోతిష్యుడు వేణు స్వామి కామాఖ్య ఆలయంలో పూజల పేరుతో పెద్ద మొత్తంలో వేణు స్వామి డబ్బులు వసూలు చేస్తూ నట్లుగా ఫిర్యాదులు రావడంతో ప్రధాన ఆలయం ఎలాంటి పూజలు నిర్వహించకుండా వేణు స్వామిని అడ్డుకోవడంతోపాటు ఆయన చేస్తున్న పూజల గురించి నిలదీసినట్లు తెలిసింది. అయితే అర్చకులను వేణు స్వామి తప్పు దోవ పట్టించడానికి ప్రయత్నించడంతో వారు మరింత ఆగ్రహాన్ని గురయ్యారని వేణు నుబలవంతంగా బయటకు పంపించి వేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు

# కూలీలతో కలిపి పల్నాడు కలెక్టర్ వరినాట్లు

పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా వ్యాప్తంగా వరినాట్లు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతుల పక్కన నిలబడి వారితో కలిసి పొలంలో దిగారు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు. కూలీలతో కలిసి కలెక్టర్ కూడా నాటు వేశారు. ఇటీవల వానలకు దెబ్బతిన్న పొలాలను పరిశీలించేందుకు మండలంలోని వీరాపురం గ్రామాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అప్పటికే వరినాట్లు వేస్తున్న వారి వద్దకు వెళ్లి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొద్దిసేపటికి కలెక్టర్ కూడా నాటు వేయడానికి పూనుకోవడంతో అక్కడున్న అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డాయని, సాగర్ డ్యామ్ నిండంతోపాటు భూగర్భ జలం కూడా 10-12 మీటర్ల అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని 1.55 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందన్నారు. ప్రభుత్వం మాట వినకుండా గతంలో ఈ ప్రాంతంలో పొగాకు వైసిన రైతులు దిగుబడి వచ్చినా కొన్ని సమస్యల వల్ల నష్టపోయారని, ఈ ఏడాది ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు.

# భద్రాచలంలో గోదావరి పరవాళ్ళు.

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**
**అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి ఆదేశాలు**



భద్రాచలం, నివాస్ న్యూస్ ఆగస్ట్ 20

గోదావరి నదిలో నీటి మట్టం 44 అడుగులకు పెరుగుతుండడంతో భద్రాచలంలో 1వ హెచ్చరిక అమల్లోకి వొచ్చింది. ఉదయం 08.15 గంటలకు నీటి మట్టం 43.00 అడుగులకు చేరి ప్రవాహం 9,32,288 క్యూసెక్కుల వద్ద నమోదయిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ప్రజల ప్రాణరక్షణలో ఎలాంటి లోటు చోటుచేసుకోకూడదని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు